www.apteachers.in

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్మెంట్ - I
# నమూనా ప్రశ్నపత్రం - తెలుగు - 2013 - 14

సమయం : $2^{1/2}$ గll
విద్యార్థి పేరు : ...................... తరగతి : 8వ తరగతి
క్రమ సంఖ్య : ...................... మార్కులు : 90

| సామర్థ్యం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

---

**I.** చదవడం - అవగాహన చేసుకోవడం: (20 మార్కులు)

(అ) కింది పేరాను చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5X2= 10

వన్య మృగాలలోని చాలా జాతులు రోజు రోజుకూ అంతమైపోతున్నాయి. వీటి సంరక్షణ కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. వేటను నిషేధించాయి. వన్యసంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయి. పట్టణీకరణ పెరుగుతున్న కొద్దీ అటవీప్రాంతం కుదించుకొని పోతుంది. పరిశ్రమల నిర్మాణం కోసం కూడా అటవీ ప్రాంతాన్నే వాడుకుంటున్నారు. అప్పటి వరకూ ఆ ప్రాంతంలో తలదాసుకుంటున్న వన్య ప్రాణులు వేరే చోటుకి వలస పోతున్నాయి, లేదా చనిపోతున్నాయి. అడవుల గుండా రోడ్లు నిర్మించడం అటవీ సంపదను దోచుకునే వారికి వరంగా మారింది. ఏనుగుల దంతాలు, ఖడ్గమృగాల కొమ్ములు, జింకల, పులుల చర్మాలను అక్రమంగా తరలించడం కోసం వాళ్ళు ఈ దారులను వాడుకుంటున్నారు. ఇలాంటి చర్యలను అరికట్టి వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత మానవులందరి మీద ఉంది.

ప్రశ్నలు:

1. అటవీ ప్రాంతం ఎందువల్ల కుదించుక పోతోంది?
2. అడవులు కుదించుక పోవటం వల్ల వన్య మృగాల పరిస్థితి ఏమౌతున్నది?
3. అడవుల్లో రోడ్లు వేయటం వల్ల వన్యమృగాలకు కలిగే నష్టమేమి?
4. వన్య మృగాల పరిరక్షణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టింది?
5. అడవులలో ఏఏ జంతువులు ఉంటాయి? వాటి రక్షణకు మన బాధ్యత ఏమిటి?

www.apteachers.in

www.apteachers.in

**(ఆ) కింది పేరాను చదివి, ఏవైనా ఐదు ప్రశ్నలు తయారు చేయండి. 5X1= 5**

తాగునీటి నాణ్యత విషయంలో భారతదేశం 120వ స్థానంలో ఉంది. ప్రతి సంవత్సరం 37.7 మిలయన్ల మంది ప్రజల కలుషితమైన నీటివల్లే రోగాల బారిన పడుతున్నారు. వీరి రక్షణ కోసం ప్రభుత్వం 6,700 కోట్లు ఖర్చుపెడుతోంది. భూగర్భజలాలో ఫ్లోరైడ్, నైట్రేట్, ఐరన్, ఆర్సెనిక్‌లు అధిక మోతాదులో ఉంటున్నాయి. పొలాల్లో రసాయనిక ఎరువులను విచక్షణ లేకుండా వాడడం, పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలను నదుల్లో కలపడం నీటి కాలుష్యానికి ప్రధాన కారణాలు.

**(ఇ) కింది పద్యాన్ని చదివి, భావాన్ని రాయండి. (5మార్కులు)**

చదువది యెంతకల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా
చదువు నిరర్థకంబు గుణ సంయుతులెవ్వరు మెచ్చ రెచ్చటం
బదనుగ మంచికూర నలపాకము చేసిననైన నందు నిం
పొదవెడు నుప్పు లేక రుచి పుట్టఁగ నేర్చునటయ్యా భాస్కరా!

## II. స్వీయరచన: (30 మార్కులు)

**(అ) కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి. 2X10=20**

1. 'దుందుభీ' పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.
2. మీ పరిసరాల్లో ఉన్న కష్టజీవుల జీవన విధానాన్ని రాయండి.
3. 'అమ్మకోసం' పాఠ్య భాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

**(ఆ)కింది లఘు ప్రశ్నలలో ఏవైనా ఐదింటికి సమాధానాలు రాయండి. 5X2=10**

1. ప్రస్తుతం ప్రజలు గ్రామాల నుండి పట్టణాల వైపు వలసలు పోతున్నారు. కారణాలు ఏమిటో ఊహించి రాయండి.
2. గరుడునిలో మీకు నచ్చిన విషయాలు ఏవి? అవి ఎందుకు నచ్చాయో రాయండి.
3. దేశానికి కుటుంబ వ్యవస్థ వెన్నెముక అనడానికి కారణాలు రాయండి.

www.apteachers.in

www.apteachers.in

4. సమర్థులు అంటే ఎవరు? సామర్థ్యం ఎలా వస్తుంది?
5. 'ప్రతిజ్ఞ' పాఠ్యభాగ రచయిత అయిన శ్రీరంగం శ్రీనివాసరావుగారి గురించి రాయండి.
6. మన సంస్కృతి పాఠ్యాంశంలో నీకు నచ్చిన అంశాలు రాయండి.

## III. సృజనాత్మకత : (20 మార్కులు)

**(అ) కింది ప్రశ్నలలో ఏవైన రెండింటికి సమాధానం రాయండి. 2 X10= 20**

1. నదుల ప్రాముఖ్యం వివరిస్తూ, ఆనదులు కాలుష్యం బారిన పడకుండా చూడమని నీ మిత్రులను చైతన్య పరుస్తూ వారికి లేఖ రాయండి.
2. సృష్టిలో తీయనైనది, విలువైనది అమ్మ కదూ! అమ్మను వర్ణిస్తూ కవిత రాయండి.
3. 'నీతిపరిమళాలు' పాఠంలోని పద్యాలు ఆధారంగా సూక్తులు లేదా నీతి వాక్యాలు రాయండి.

## IV. పదజాలం / వ్యాకరణాంశాలు: (20 మార్కులు)

**1. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

(అ) కింది పదాలకు అర్థాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి. 2 X1= 2

1. వల్మీకం =
2. అంధకారం =

(ఆ) కింది పదాలకు సమానార్థక పదాలను రాయండి. 2 X1= 2

1. అమ్మ = ____________ ____________
2. చెట్టు = ____________ ____________

(ఇ) కింద వాక్యాలలో ప్రకృతి, వికృతి పదాలున్నాయి. వాటిని గుర్తించి రాయండి. 2X1= 2

1. మాతృభాషపై పట్టున్న వారు ఏ బాసనైనా సులభంగా నేర్చుకోగలరు.
2. ఒకప్పుడు కులాన్ని బట్టి వృత్తులుండేవి. నేడు ఏ కొలము వారైనా ఏ వృత్తినైనా స్వీకరించవచ్చు.

(ఈ) కింది పదాలలో భిన్నంగా ఉన్నపదాన్ని గుర్తించి, రాయండి. 2 X1= 2

1. పాలు, పెరుగు, నీరు, వెన్న.
2. కట్టు, గిట్టు, బొట్టు, జుట్టు.

www.apteachers.in

www.apteachers.in

(ఉ) కింది వాక్యాలను వ్యతిరేక వాక్యాలుగా మార్చి రాయండి. 2 X1= 2

1. మంచి పనులు చేస్తే కీర్తి వస్తుంది.
2. రత్నహారాలు మనిషికి నిజమైన అలంకారం.

**2. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

(అ) కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి. 2 X1= 2

1. విద్యార్థి =
2. కనపడకుండ =

(ఆ) కింది విగ్రహవాక్యాలు రాసి, సమాసం పేరు రాయండి. 2 X1= 2

1. పంచకావ్యాలు =
2. కూరగాయలు =

(ఇ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి. 2 X1= 2

1. <u>గరుత్మంతుడు</u> మహా శక్తిమంతుడు.
2. దేశంలో శారీరకకష్టం చేసేవాడు <u>చాలా</u> మంది ఉన్నారు.

(ఈ) కింది వాక్యాలలో గీతగీసివి, ఏ విభుక్తులో రాయండి. 2 X1= 2

1. జానపదులల<u>కు</u> వృత్తిని బట్టి వేషం ఉండేది.
2. సమాజం<u>లో</u> కుటుంబమే అత్యంత కేలకమైనది.

(ఉ) కింది వాక్యాలను ఒకే వాక్యంగా మార్చి రాయండి. 2 X1= 2

1. తేజ ఇంటికి వచ్చాడు.
   తేజ అన్నం తిన్నాడు.

2. విమల ఊరికి వెళ్ళింది.
   విమల మామిడి పండ్లు తెచ్చింది.

www.apteachers.in